స్తోత్రలహరి

[సంకలనము]

Cat-1212

సంపాదకుడు :

కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

ప్రచురణ :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్, సైఫాబాద్ - హైదరాబాద్ - 1

స్తోత్రలహరి

[సంకలనము]

సంపాదకుడు :

కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

ప్రచురణ :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవన్, సైఫాబాద్ - హైదరాబాద్ - 4

ప్రథమ ముద్రణము

ప్రతులు : 4000

అక్టోబరు : 1969

వెల : రు. 1-50



గ్రీన్ ప్రింటింగ్ ప్రెస్,
అబిద్‌సర్కిల్
హైదరాబాద్-1.

ప్రకాశకుల విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రజలకు సులభముగా అందుబాటులో నుండునట్లు అనేక తెలుగు ప్రబంధములను తక్కువ ధరలకు ప్రచురించుచుండుట అందరికిని విదితమే. అట్టి సార్వజనీన గ్రంథములను తెలుగులోనే కాక సంస్కృతములో గూడ ప్రచురించి పాఠకులకు అందించవలె నని అకాడమీ కార్యనిర్వాహక వర్గమువారు నిర్ణయించినారు. ఆపథకముక్రిందనే బహుజనోపయోగములగు సంస్కృత స్తోత్రరాజములు,నీతిశతకములు ఇప్పుడు ప్రచురించనైనవి.

ఇందలి స్తోత్రములను నీతి శ్లోకములను ఆంధ్ర మహాజనులు ప్రతిదినము పఠించుచుందురు. అట్టివారికి ఈగ్రంథము ప్రతినిత్యము ఉపయోగపడగలదని భావించి చేసిన మాకృషి సర్వజనులకు సమాదరణీయము కాగలదని విశ్వసించుచున్నాము.

ఇట్టి ఉత్కృష్ట సంస్కృత స్తోత్ర గ్రంథ ప్రచురణమునకు సంపాదకత్వము వహించుటకు, సుప్రసిద్ధ సంస్కృత విద్వాంసులగు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు మేము కోరినతోడనే దయతో అంగీకరించి, దీనిని సర్వాంగ సుందరముగా సిద్ధముచేసి, విపులమగు నుపోద్ఘాతమును గూడ వ్రాసి యిచ్చినారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పక్షమున శ్రీ శాస్త్రిగారికి కృతజ్ఞతలర్పించుచు నీ గ్రంథరాజమును ఆంధ్ర పాఠక సోదరులకు సమర్పించుచున్నాను.

ఇట్లు
దేవులపల్లి రామానుజరావు
ప్రధాన కార్యదర్శి

విషయసూచిక

ఉపోద్ఘాతము

శివానన్ద - సౌన్దర్యలహరులు

వేదపురాణవాఙ్మయమునకు వేదవ్యాసమహాముని, తదర్థ ప్రతిపాదనమునకు శంకరభగవత్పాదులు విశ్వవాఙ్మయేతిహాసమునందు అసమానస్థానము నలంకరించి యున్నారు. భారతసంస్కృతికి ఆయువుపట్టైన వైదికమతమునకు ప్రపంచ మతములయం దొక విశిష్టస్థానమును కల్పింపఁ జేసినమహనీయులు ఈ యిరువురు మహాపురుషులు. అపౌరుషేయము లగువేదములసారాంశమును బ్రహ్మసూత్రములలో గూరిచి వానిని పరమపురుషార్థసాధనములుగా నిబంధించినవ్యాస భగవానునిసిద్ధాంతమును శ్రీ శంకరులు బహుముఖముగా వ్యక్తీకరించి సుప్రతిష్ఠిత మొనర్చిరి. శ్రుత్యంతములతాత్పర్యమును ఘంటాపథముగ చాటుటయే కాక "తస్మాత్తార్కిక-చాట-భట-రాజా ప్రవేశ్యం దుర్గమిదం అల్పబుద్ధ్యగమ్యం శాస్త్రగురు ప్రసాద రహితైశ్చ" అని బృహదారణ్యకభాష్యమందు తార్కికచక్రవర్తులకును చిలిపిచేష్టలు గల చాట-భట సదృశులై యార్యమర్యాదాతిక్రమణులైనపాషండులకును దుర్భేద్యదుర్గముగా బ్రహ్మైకత్వసిద్ధాంతమునుగూడ నిర్మించినారు శంకరులు. అట్టిశంకరభగవత్పాదులనుగూర్చి సంప్రదాయసిద్ధశంకరవిజయాదిగ్రంథములును, వానికి మించిననవీనవిమర్శనాత్మకచారిత్రకవ్యాసములును అసంఖ్యాకములుగ నేడు లభించు చున్నవి. వాని నిచట పరామర్శించుట చర్వితచర్వణ మగును.

దక్షిణభారతమునందలికేరళప్రాంతమునందు'కాలటి'యను గ్రామమున 'ఆర్యాంబ-శివగురు పండితుడు' అనుపుణ్యదంపతులకు ఈశ్వరవరప్రసాదమున శ్రీశంకరులు జన్మించిరి. బాల్యముననే పితృవియోగము కలుగుట, ఐదేండ్ల ప్రాయముననే ఉపనయనాదిసంస్కారములు జరుగుట, అప్పటినుండి అసమాన ప్రతిభావిశేషముతో గూడినవిద్యాభ్యాసము, తురీయాశ్రయస్వీకారము, శ్రీ గోవిందభగవత్పాదాచార్యులయొద్ద శుశ్రూష, దిగ్విజయము, శిష్యోపదేశము, ప్రసిద్ధపీఠములస్థాపనము మున్నుగా గలవి ఆచార్యపాదులముఖ్యజీవితవిశేషములు. వానిని గ్రంథాంతరములందు చూడ నగును. వారిజీవితకాలమును గూర్చి పండితులలో నింకను ఏకాభిప్రాయము కుదుర లేదు. క్రీస్తుకు పూర్వము

నుండి క్రీస్తుతరువాత వేయిసంవత్సరములవరకు ఉన్న వివిధకాలములను వారిజన్మకాలములుగా పండితులు భిన్నభిన్న రీతులలో చెప్పుచున్నారు. ఇంతకంటె మనకు దానినిగూర్చిననిశ్చితాభిప్రాయము నింతదాక నెవరుగూడ ఇదమిత్థ మని నిర్ణయించ లేదు. వారు స్థాపించినపీఠములందు లభించుకాలసూచి ననుసరించి ఆదిశంకరులు క్రీస్తుశకము అయిదవశతాబ్దియొక్క చివరిభాగమందు ఉండి యున్నట్లు దెలియు చున్నది. కాని ఏ. బి. కీతుమహాశయుడు, మరికొందరు పండితులు క్రీస్తుశకము 788 మొదలు 820 వరకు శంకరులు జీవించి యుందు రని వ్రాసిరి. భండార్కరు మున్నగు మరికొందరు శంకరులు క్రీ॥ శ॥ ఆరవశతాబ్ది చివరివా రని నిర్ణయించిరి. శంకరులు 32 సంవత్సరములు మాత్రమే జీవించి యుండి రని యాపండితులందరుగూడ అంగీకరించినారు.

ఇంక వారిరచనలనుగూర్చి. "భాష్యత్రయము. ఉపదేశసాహస్రి. ఆత్మబోధ, మరి కొన్ని ప్రకరణములు, స్తోత్రములుమాత్రమే ఆదిశంకరులచే రచింప బడిన వనియు, మిగిలినఅనేక ప్రకరణములు, స్తోత్రములు. కొన్ని ఉపనిషద్భాష్యములు వారిప్రధానశిష్యులచే రచింప బడిన వనునభిప్రాయమును పాశ్చాత్యులు వెలిబుచ్చిరి.ఇందుకు దగినయాధార మెద్దియు కాన రాదు.అల్పకాల పరిమిత మగువారిజీవితములో నిన్నిరచనలు వారు చేసియుందురా యను నసంభావనాత్మక ప్రశ్న మొక్కటియే దాని కాధారము. కాఁగా, నిచట ప్రస్తుత మై యున్న శివానందలహరి, సౌందర్యలహరి, యను గ్రంథద్వయముమాత్రము శంకర భగవత్పాదులచే రంచిప బడిన దనియే బహుసమ్మత మై యున్నది.

అద్వైతమే పరమార్థ మనెడిసిద్ధాంతప్రతిపాదనము 'ఏకశ్లోకి, మనీషాపంచకము, దక్షిణామూర్తి స్తోత్రము' మున్నగు స్తోత్రశ్లోక గుచ్ఛములు మొదలు కొని 'వివేకచూడామణి, సర్వవేదాంతసిద్ధాంతసంగ్రహము, ఉపదేశసాహస్రి' మున్నగు ప్రకరణగ్రంథములవరకు చేయ బడినది. పరమతఖండనార్థమైన పూర్వపక్షసిద్ధాంతములతో భాష్యత్రయమునందు,విశేషించి సూత్రభాష్యము నందు అది పరాకాష్ఠ నంది యున్నది. విష్ణుసహస్రనామభాష్యము. ఇతరభక్తిస్తోత్రములు, అష్టకములు, విష్ణుపాదాదికేశాంతవర్ణనస్తోత్రములు, మున్నగునవి యొకతెగకు చెందినరచనలు. ఈ యన్నిటికంటెను విలక్షణ మైనప్రతిపాద్యాంశము గలవి శివానందలహరి, సౌందర్యలహరి యనుగ్రంథములు.

భారతదేశములో ధర్మమునకు సాహిత్యమునకు అవినాభావసంబంధ మున్నది. వైదికధర్మ మీదేశములో మూలమూలల ప్రాకుటకు పురాణసాహిత్యము కారణము. ఒకఉత్తమధార్మిక గ్రంథము సాహిత్యదృష్ట్యా ఒకఅపూర్వకళాఖండమే యన వచ్చును. వేదములలోని ఉత్తమ కవితాశిల్పము-ఉపనిషత్తులలోని ఉపమానోపమేయములసంపద చూచినప్పుడు, వేదోపనిషత్తులు కళలకు ఉద్గమస్థానము లని చెప్పక తప్పదు. బౌద్ధజైనమతము లీవృష్టితోనే చక్కనిసాహిత్యమును సృష్టించినవి. ఈ యన్నిటిలోను నొకధార్మికసూత్రమును స్థాపించుటకే గురుశిష్యసంవాదమును ప్రవేశపెట్టి, తద్ద్వారా తమతమ వాదములను అనేకలౌకికాలౌకికదృష్టాంతములతో నాయాగ్రంథకర్తలు బలపరచుకొనిరి. మహాభారతములో మహర్షి వ్యాసభగవానుడు యక్షప్రశ్నలద్వారా వానియుత్తరములద్వారా అనేకనైతిక విషయములను లోకమునకు విశదీకరించెను.

'నానృషిః కురుతే కావ్యమ్' అనుసూక్తినిబట్టి 'విశ్వజనీనత, సార్వజనీనత' లేనివాడు కవి కాఁ జాలఁడు, అని మనకు తెలియు చున్నది. మహర్షిసత్తములైన శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారుగూడ తమయలౌకికప్రతిభతో అతిస్వల్పజీవితకాలములోనే అఖిలభారతదేశములో విమతములను ఖండించి వైదికమతమును స్థాపించిరి. 'శివానందలహరి-సౌందర్యలహరి' మున్నగుగ్రంథములలో నంతటను భక్తిరసమును వారు వెల్లివిరియించినారు. కొన్నిచోట్ల భక్తిరసమును వారు శృంగారరసముతో మిశ్రిత మొనర్చినారు. దేవతాస్తుతిరూపములు, భక్తిరసభరితములు నైనస్తోత్రములను వారు గానము చేసినారు. అవి యన్నియు కవిత్వరసగుళికలే యన వచ్చును. శివానందలహరి మున్నగుస్తుతిరాజములు వారినోటినుండి అప్రయత్నముగ అసమానకవితాధారలో వెలువడిన వని. తోచును. వారు రచించినవిగా నిపుడు దాదాపు 150 గ్రంథములు లభించు చున్నవి.

భక్తిరసప్రధానమగు శివానందలహరిలో శ్రీశంకరులు :—

1) 'సేవేశ్రీగిరిమల్లికార్జునమహాలింగం శివాఽలింగితమ్'
2) 'చిదాలంబం సాంబం శివమతివిడంబం హృది భజే'
3) 'హరిబ్రహ్మాఽదీనామపి నికటభాజామసులభం
చిరం యాచే శంభో! శివ! తవ పదాంభోజయుగలమ్'
4) 'పశుం మాం సర్వజ్ఞ ప్రథితకృపయా పాలయ విభో!'

5) 'పదాంభోజం శంభోః భజ పరమసౌఖ్యం వ్రజ సుధీః'

6) 'మదన్యః కో దీనః తవ కృపణరక్షాఽతినిపుణః
త్వదన్యః కో వా మే త్రిజగతి శరణ్యః పశుపతే!'

7) 'కదా వా కైలాసే కనకమణిసౌధే సహ గణైః
వసన్ శంభోరగ్రే స్ఫుటఘటితమూర్ధాంజలిపుటః'

ఇట్టియనేకశ్లోకములను భక్తిభరితులై గానము చేసినారు. ఇట్టివి చదువువారుగూడ భక్తిరసావేశముతో సుప్పొంగెదరు.

'వాగర్థావివ సంపృక్తౌ' అని కాళిదాసు రఘువంశకావ్యప్రారంభమున జెప్పినట్లుగా 'కలాభ్యాం చూడాఽలంకృతశశికలాభ్యాం' అని శ్రీశంకరులు శివానందలహరిప్రారంభమునందు చెప్పి పార్వతీపరమేశ్వరులకు శబ్దార్థస్వరూపత్వమును నిరూపించిరి.

ఇక వారి ప్రౌఢకవితకు ఉదాహరణముగా శివానందలహరిలో :—

'భృంగీచ్ఛానటనోత్కటః, కరిమదగ్రాహీ, స్ఫురన్మాధవా-
హ్లాదో, నాదయుతో, మహాసితవపుః, పంచేషుణా చాఽదృతః ।
సత్పక్షః సుమనోవనేషు, స పునస్సాక్షాన్మదీయే మనో-
రాజీవే భ్రమరాధిపో విహరతాం శ్రీశైలవాసో విభుః'

అనుశ్లోకమును చెప్ప వచ్చును. ఇట్లే భక్తునిమనస్సు భగవంతుని యెడల లగ్నమగుటను చక్కనిదృష్టాంతములతో నిరూపించుచు:—

'అంకోలం నిజబీజసంతతిరయస్కాంతోపలం సూచికా
సాధ్వీ నైజవిభుం లతా క్షితిరుహం సింధుస్సరిద్వల్లభమ్ ।
ప్రాప్నోతీహ యథా తథా పశుపతేః పాదారవిందద్వయమ్
చేతోవృత్తిరుపేత్య తిష్ఠతి సదా సా భక్తిరిత్యుచ్యతే'

అని చెప్పినారు. శ్రీశంకరులు తమకవిత్వమునుగూర్చి శివానందలహరిలో:—

"సర్వాలంకారయుక్తాం సరలపదయుతాం సాధువృత్తాం సువర్ణామ్
సద్భిః సంస్తూయమానాం సరసగుణయుతాం లక్షితాం లక్షణాఢ్యామ్ ।
ఉద్యద్భూషావిశేషాముపగతవినయాం ద్యోతమానార్థరేఖామ్
కల్యాణీం దేవ గౌరీప్రియ మమ కవితాకన్యకాం త్వం గృహాణ"

అని చెప్పి దానిని కన్యకతో శ్లిష్టవిశేషణములద్వారా పోల్చినారు.

సౌందర్యలహరి మంత్రశాస్త్రమునకు గని యన వచ్చును. వాల్మీకిరామాయణములో సుందరకాండమువలెనే సౌందర్యలహరిగూడ మంత్రశాస్త్ర రహస్యప్రతిపాదకము. 'అస్య సుందరకాండస్య సమం మంత్రం న విద్యతే' యను బ్రహ్మాండపురాణవచనము దానికి ప్రమాణము. సుందరకాండమునకు 'సౌందర్యకాండము'అని నామాంతరము గలదు.సౌందర్యలహరియు మంత్రశాస్త్ర ప్రతిపాదకముగనుక ఆపేరు వచ్చిన దన వచ్చును. దానినే శ్రీశంకరభగత్పాదులు గ్రహించి యుందురు. సుందరకాండములోనిమంత్రశాస్త్రవిశిష్టతను శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు తమ 'షోడశి' యనుగ్రంథములో విపులముగా చర్చించి స్థాపించినారు. కనుక సుందరకాండమువలె నీకావ్యము గూడ విశేషమహిమతో గూడిన దై పురుషార్థప్రదముకనుకనే నేటికిని నీరెండు గ్రంథములు శిష్టులకు నిత్యపారాయణయోగ్యము లైనవి. సౌందర్య లహరిలోని 'తంత్ర' ప్రాముఖ్యమును సూచించుచు ఆచార్యులవా రీక్రింది శ్లోకములను నిబంధించినారు :-

1) 'అఖిల పురుషార్థైక ఘటనా
స్వతంత్రం తే తంత్రం క్షితితలమవాతీతరదిదమ్'

2) 'భజన్తే వర్ణాస్తే తవ జనని నామావయవతామ్'

3) "భజన్తి త్వాం చిన్తామణిగుణనిబద్ధాక్షవలయాః
శివాగ్నౌ జుహ్వన్తః సురభిఘృతధారాహుతిశతైః"

శ్రీశంకర భగవత్పాదులు సౌందర్యలహరిని రచియించి ముముక్షువులైన వారియెడల మిక్కిలి దయ జూపిరి. ఆగ్రంథమునందు విద్యయొక్క ప్రభావము, ఉపాసనయందు అనుసరించ దగినవిధులు, మంత్రరహస్యములు, చివరకు బ్రహ్మాత్మైక్యమునకు అనగా బ్రహ్మప్రత్యక్షానుభవమునకు అనుకూలము లగు మార్గములను గూడ జూపించిరి.

సౌందర్యలహరివిషయమై యొక కథ లోకప్రచారములో నున్నది:- శ్రీశంకరభగవత్పాదులు కైలాసమునుండి యైదు శివలింగములను దెచ్చి రట. వానిలో నొకలింగమును వారు పూజించు చుండిరి. అది శిష్యపరంపరగా వారి మఠములో నేటికిని నున్న శ్రీ చంద్రమౌళీశ్వర లింగము. శివలింగములతోపాటు కైలాసమునుండి శ్రీశంకరులు మంత్రశాస్త్రమునుగూడ గొనివచ్చు చుండగా

దారిలో నందికేశ్వరుడు అడ్డుపడి దానిని లాగికొనెను. అప్పు డాచార్యులవారి చేతిలో కొంత మిగిలినది. అదియే సౌందర్యలహరిలోని నలువదియొక్క శ్లోక ములభాగము. మిగిలిన యేబదితొమ్మిది శ్లోకములు ఆచార్యులవారు స్వయముగా రచియించి రం. మొదటి 41 శ్లోకములభాగమునకు 'ఆనందలహరి' యని, తరువాతిభాగమునకు సౌందర్యలహరి యనియు పేరు వచ్చినది. తరువాతిశ్లోక ములలో దేవీసౌందర్యము వర్ణింప బడినది. 'శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం' అని సౌందర్యలహరితొలిశ్లోకమునందు శక్తికి ప్రాధాన్య మీయ బడినది.

శివానందలహరి-సౌందర్యలహరి గ్రంథములలో భక్తికి ప్రాధాన్య మీయ బడినది. 'కదా వా కైలాసే' మున్నగు శ్లోకములలో శివానందలహరిలోను, 'కదా కాలే మాతః కథయ కలితాలక్తకరసం పిబేయం విద్యార్థీ తవ చరణనిర్ణేజన జలం' ఇత్యాది సౌందర్యలహరి శ్లోకములలోను భక్తికి రసత్వమును కల్పించి సిద్ధాంతీకరించినా రాచార్యులవారు. సౌందర్యలహరిలో దేవిపాపట మిక్కిలి అపూర్వముగా వర్ణింప బడినది చూడుడు :-

"వహన్తీ సిన్దూరం ప్రబలకబరీభారతిమిర
త్విషాం బృన్దైర్బందీకృతమివ నవీనార్కకిరణమ్ ।
విధత్తాం సిద్ధిం నస్తవ జనని! సౌందర్యలహరీ-
పరీవాహస్రోతస్సరణిరివ సీమన్తసరణిః"

అని ఆమెశరీరసౌందర్యమును, విశేషించి సీమన్తసౌందర్యమును శ్రీశంకరు లెంతయో సుందరముగా నుత్ప్రేక్షించినారు.

భర్తృహరి సుభాషితము

ప్రపంచమునందలిసమస్త విశేషములను పరిపూర్ణముగా దర్శించినమహా యోగీశ్వరు డగుభర్తృహరి తనయోగమహిమచేత సమస్తప్రపంచవిజ్ఞాన మును కరతలామలకము చేసికొని లోకుల ననుగ్రహించుటకు లోకవ్యవహార మును నీతి-శృంగార-వైరాగ్యవర్ణనరూపమున సుభాషితముగా శతకత్రయ మును రచియించెను.

మహాకవి భర్తృహరి సంస్కృత సాహిత్యములో విశిష్ట మైనస్థానము నలంకరించు చున్నాడు. ఈకవి, రాజాధిరాజ విక్రమాదిత్యునకు అగ్రజు డని లోకప్రసిద్ధి కలదు. ఈవాదమునకు ప్రబలప్రమాణ మేదియు లేదు. ఒకవేళ అదియే సత్య మైనచో నీకవి క్రీ॥ శ॥ ఆరవశతాబ్దిచివరికాలమువా డని చెప్ప వచ్చును. ఈకవి బౌద్ధమతావలంబి యని కొంద రనుచున్నారు. అది సరి కాదు. ఎందు కనగా నీకవిపద్యములలో నెచటగూడ బౌద్ధమతప్రసక్తి లేదు. ఆమత మునకు వ్యతిరేకము లగునంశము లెన్నియో యీరచనలో కనబడును.

భర్తృహరిరచితములుగా ప్రసిద్ధము లగు నీతి-వైరాగ్య-శృంగార శతకములు మూడు కలవు. నీతిశతకములో, నీతి-రీతి-సత్ప్రవర్తన-ధైర్య-శౌర్య-సాహస-ఔదార్య-పరోపకారములు మున్నగుసదుపదేశములతో నిండినపద్యములు లలిత-మధురకవితాశైలిలో వ్రాయ బడినవి. వైరాగ్యశతకములో, వైరాగ్యమును ప్రోత్సహింప జేయుజితేంద్రియత్వము, జగత్తు క్షణభంగురము నను మొదలగు విషయములు నిబంధింప బడినవి. శృంగారశతకములో, శృంగార కళలయందు స్త్రీలు చేయువిలాసాఽదులు వర్ణింప బడినవి.

భర్తృహరి అసమానము లగుసూక్తులను లలితరచనలో సులభగ్రాహ్యములుగా రచించెను గనుక నీకవికి నితరులకన్న నెక్కువలోకప్రియత్వముకలిగినది. సంస్కృతసాహిత్యములో నీరచనకు ఈడగురచన లే దనియే చెప్ప వచ్చును.

నీ తి శ త క ము లో :—

1) 'సాహిత్య-సంగీత-కలావిహీనః సాక్షాత్పశుః పుచ్ఛవిషాణహీనః'

2) 'పరగుణపరమాణూన్ పర్వతీకృత్య
నిత్యం నిజహృది వికసన్తస్సన్తి సన్తః కియన్తః'

ఇట్టి నీతుల నెన్నింటినో ప్రతిపాదించినాడు భర్తృహరి.

ఇందలిసూక్తులు హృదయంగమము లైనవి. వీనిని లోకములో తరచుగా జనులు వాడుకొను చుందురు :-

'విభూషణం మౌనమపండితానామ్'

'మూర్ఖస్య నాస్త్యౌషధమ్'

'సత్సంగతిః కథయ కిం నకరోతి పుంసామ్'

'ప్రారబ్ధముత్తమజనా న పరిత్యజంతి'

'సర్వే గుణాః కాంచనమాశ్రయంతి'
'సేవాధర్మః పరమగహనో యోగినామప్యగమ్యః'
'న నిశ్చితార్థాద్విరమంతి ధీరాః'
'మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం న చ సుఖమ్'
'శీలం పరం భూషణమ్'
'న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః'
'విధిరహో బలవానితి మేమతిః'
ఇత్యాదిసూక్తు లెన్నియో కలవు.

శృంగారరసవర్ణనలోగూడ పరాకాష్ఠ నందినభావముల నీమహాకవి ప్రతిపాదించినాడు. ఈకవి యేరసమును తీసికొనినప్పటికిని దానిని ఉత్కర్ష స్థాయికి చేర్చి పఠితలను తద్భావభావితులను జేయును.

వైరాగ్య వర్ణనములో:—
'ప్రాప్తాః కాణవరాటకోఽపి న మయా తృష్ణేఽధునా ముంచ మామ్'
'మాతః కేవలమేవ యౌవనవనచ్ఛేదే కుఠారా వయమ్'
'న ముంచామః కామానహహ గహనో మోహమహిమా'
'న జానే సంసారః కిమమృతమయః కిం విషమయః'
ఇట్లు అనేకనీత్యుపదేశములు చేయబడినవి.

వైరాగ్యశతమునందలి సూక్తులుగూడ మనోహరములు :—
"పీత్వా మోహమయీం ప్రమాదమదిరామున్మత్తభూతం జగత్"
"తృష్ణా న జీర్ణా వయమేవ జీర్ణాః"
"సర్వం యస్య వశాదగాత్ స్మృతిపథం కాలాయ తస్మై నమః"
"వివేకభ్రష్టానాం భవతి వినిపాతశ్శతముఖః"
"మనసి చ పరితుష్టే కోఽర్థవాన్ కో దరిద్రః"
"సందీప్తే భవనేతు కూపఖననప్రత్యుద్యమః కీదృశః"
"కిం నామ వామనయనా స సమాచరంతి"
"వనం వా గేహం వా సదృశముపశాంతైకమనసామ్"

ఇత్యాదులెన్నియో కలవు. వైరాగ్యశతకము భర్తృహరియొక్క సర్వస్వమనియే చెప్పవచ్చును. భర్తృహరిసుభాషితములో నెచటc జూచినను నీతివాక్య

మణులు పరవ బడినట్లు కనపడుచుండును. సంస్కృతసాహిత్యములో నిట్టి లోక ప్రియ మగుకృతి లేదనిన నతిశయోక్తి కాదు.

శ్రీకృష్ణకర్ణామృతము

వాస్తవముగా జూచినచో నీకావ్యము, వినువారికి కర్ణామృతమే యని యనుభవపూర్వకముగా చెప్పవచ్చును. చదువువారి కిది రసనావిలాసము. ఈ కావ్యమునురచించినకవి కృష్ణ లీలాశుకుఁడు. ఈకవి మూర్తీభవించినకృష్ణభక్తి యనవచ్చునుగనుక నితనికి 'కృష్ణలీలాశుకుడు' అనుపేరు ఏర్పడినది.

ఇతనితలిదండ్రులు 'నీలీదేవి_దామోదరుఁడు' అనువారు. ఇతని. విద్యాగురువు. 'తంత్రపద్ధతి' గ్రంథకర్తయగు 'ఈశానదేవుఁడు'. భాగవతవ్యాఖ్యానకర్తయగు 'రాఘవేశానయతి' లీలాశుకునిమిత్రుఁడు దక్షిణకైలాస మని ప్రసిద్ధి జెందిన 'శ్వేతారణ్యక్షేత్రమునందు వెలసినమృత్యుంజయస్వామికి భక్తుఁడు లీలాశుకుఁడు.మలబారుప్రాంతములో'భారతీ'నదీతీరమునందు నేడు'ముక్కుతలై' అనుపేరుతో నున్న 'ముక్తిస్థలము' ఈకవిజన్మస్థలము. ఇతడు భక్తిగీతములను పాడుచు తన్మయతతో మైమరచి ఆనందించు చుండువాడు. ఇట్టియితనితన్మయావస్థలలో నొకప్పుడు శ్రీకృష్ణుఁడే యీ కవిని కీర్తించుచు పాటపాడినాఁడఁట.

మహర్షిసత్తముడుగా వెలసినలీలాశుకునకు 'బిల్వమంగళుడు' అనుపేరు ప్రసిద్ధముగా నేర్పడెను. తిరుచ్చూరులో 'నాతువిలే మఠము' అనునొకమఠమును స్థాపించెను. తన్మఠాధిపులకు'బిల్వమంగళ'నామమే ప్రసిద్ధమై యుండెను. ఇతనినిగూర్చినయొకకథ 'సంప్రదాయకులదీపిక' యను గ్రంథమునందు ఇట్లు చెప్పబడినది:_

"బిల్వమంగళ" అనుపేరు గలభక్తులు కొందరు ఉండిరి. వారిలో నొకడు తపిళదేశమునందు, మరియొకడు వారాణసియందు, మూడవబిల్వమంగళుడు ఒరిస్సాదేశములోనందు నుండిరి. బిల్వమంగళుడు నూటయెనిమిదిశ్లోకములు గల ఒకస్తోత్రమును రచించెను. ఈ బిల్వమంగళనామధేయులందరు విష్ణుభక్తులుగా నుండిరి. కాశిలో జన్మించినబిల్వమంగళుడు మొదటిజన్మములో 'మాధవనలుడు' అనుపేరుతో, రెండవజన్మములో 'బిల్హణుడు' అనుపేరుతో, మూడవ జన్మములో 'బిల్వమంగళ' నామముతో, నాల్గవజన్మములో 'గీతగోవింద' గ్రంథ

కర్తయగు 'జయదేవ'నామముతోను ప్రసిద్ధుడయ్యెను. విష్ణుభక్తిని ప్రచారము చేయుచున్న బిల్వమంగళునకు శిష్యులు అనేకు లుండిరి."

ఈ యితిహాసమువలన 'లీలాశుక'కవి క్రీ॥ శ॥ 11వ శతాబ్దివాడని తెలియు చున్నది.

కృష్ణలీలాశుకుడు పైన బేర్కొనబడిన మహాపురుషులలో నొకడు. కనుక 'నీకవి తమతమప్రాంతమువా'డని 'బెంగాల్, ఒరిస్సా, ఆంధ్ర, మలబార్, ప్రాంతీయులు చెప్పుచుందురు. "లీలాశుకుడు కృష్ణానదీతీరమునందు వెలసిన 'అమరేశ్వరము'నందు ఒక మఠమును స్థాపించి యచట నివసించె" నని ఆంధ్రులు చెప్పుచుందురు. ఈ విధముగానే బెంగాల్, ఒరిస్సా ప్రాంతీయులుగూడ లీలాశుకుడు బిల్వమంగళనామముతో జగన్నాథక్షేత్రమునందు వెలసె ననియు నతని యింటిలో మంగళకర మైనబిల్వవృక్షము ఉండెనుగనుక అతనికి 'బిల్వమంగళుడు' అనుపేరు వచ్చె ననియు చెప్పుదురు. అతడు కృష్ణభక్తుడుగా మారుటకు కారణముగా ఈ క్రింది కథను చెప్పుచుందురు:—

"పూర్వ మతనికి 'చింతామణి' యను నొక ఉంపుడుగత్తె యుండెను. ఆమె చాల పవిత్రురాలు, ఆమెతండ్రి శ్రాద్ధదినమునందు అతడు తనను చూచుటకు ఆమె అనుమతించకుండెను. కాని, అత డామెయెడల అత్యంత ప్రేమ గలవాడై యామె నొక క్షణమైనను జూడక ఉండజాలకుండెను. శ్రాద్ధమునాటియర్ధరాత్రవేళ నతడు ఆమెయింటిగోడకు వ్రేలాడుచుండినసర్పముతోకను పట్టుకొని మేడపైకి ప్రాకుచుండగా నాసర్ప మతనిని కరచెను. అతడు స్మృతి దప్పి నేలపై బడెను. అది చూచి చింతామణి వెంటనే వచ్చి అతనికి ఉపచారము చేసెను. అతనికి విషము దిగిపోయెను. అప్పు డామె అతివికృతవేషముతో నతని యెదుట నిలిచి "యిట్టియీతుచ్ఛ శరీరముపై అంధప్రేమతో జీవితమును వ్యర్థము చేసికొనవద్దు ఈ నీప్రగాఢ మగుప్రేమ శ్రీకృష్ణునియెడల నిలుపు"మని యతనికి తత్త్వోపదేశము చేసెను. అంతటితో నతనికి జ్ఞానోదయము గలిగి యచటి నుండి పోయి 'సోమదేవుడు' అనునొక గురువు నాశ్రయించి యా గురువు నుండి శ్రీకృష్ణమంత్రోపదేశము నొంది యొక మునీశ్వరుడుగా మారిపోయెను. అతనిభక్తిగీతములను అతనిశిష్యులు గ్రహించి భద్రపరచిరి. తరువాత కొన్నాళ్లకు బిల్వమంగళుడు బృందావనక్షేత్రమునందు తనభౌతికదేహమును వీడెను."

లీలాశుకుడు కవిత్వములో నెంతసుప్రసిద్ధుడో వ్యాకరణమునందును వేదాంతమునందును అంతటిమహాశాస్త్రపండింతుడు అతడు అష్టాధ్యాయికి వ్యాఖ్య వ్రాసెను భోజుని సరస్వతీకంఠాభరణము నకు వ్యాఖ్యానమును వ్రాసెను ఆవ్యాఖ్యలో నతడు పాణినిరచితములైనయనేకశ్లోకములను ఉదాహరించెను అతడు పురుషకారము అనువేదాంతగ్రంథమును రచించెను విద్యారణ్యుడు తన ధాతువృత్తి గ్రంథములో లీలాశుకుని కీర్తించెను

లీలాశుకుని యితరగ్రంథములు కొన్నియిప్పుడు లభించుచున్నవి యివి -

) త్రిభువన సుభగగణపతిస్తుతి 2) కర్కోటకస్తుతి 3) రామచంద్ర స్తుతి 4) అభవస్తుతి 5) కృష్ణస్తుతి 6) విశ్వాధికస్తుతి 7) సుమంగళ స్తోత్రము 8) కృష్ణచరితము 9) కృష్ణబాలక్రీడ 10) అభినవకౌస్తుభమాల 11) క్రమదీపిక 2) శంకరహృదయాంగణము, అనునవి

తన బృందావనస్తుతి గ్రంథములో లీలాశుకుడు రాసక్రీడ ను శ్లోకములలో నభివర్ణించెను ఆకృతికి ఈడైనకృతి శైలిలోను కవితాసౌందర్యములోను మరియొకటి లే దనవచ్చును అతడు మూడధ్యాయములలో రచించిన కాలవధ గ్రంథములో మార్కండేయమహామునిని రక్షించుటకుగాను పరమేశ్వరుడు యముని జయించినకథను వర్ణించెను ఈ కథను శ్రీకృష్ణుడు గోపికలకు చెప్పినట్లు ఆగ్రంథములో వ్రాయబడినది

ఈ యన్నిగ్రంథములకన్నను లీలాశుకమహాకవికి బ్రహ్మాండమైన కీర్తిప్రతిష్ఠలు తెచ్చినది శ్రీకృష్ణకర్ణామృత మహాకావ్యము ఈ గ్రంథమునందు కవితాసౌందర్యము అత్యున్నతము ఇందులో నీకవి శ్రీకృష్ణుని జీవిత గాథా విశేషములను గానము చేసెను నటకులిందరిభావములను అభినయించుచు నాట్యము చేసెదరు

ఈ గ్రంథమునకు ఒక పండితుడు కర్ణానంద ప్రకాశని యను వ్యాఖ్యను వ్రాసెను ఇతరవ్యాఖ్యలుగూడ నున్నవి కాని తత్కర్తలపేర్లు తెలియవచ్చుట లేదు అవిగాక గోపాలుడు బృందావనదాసుడు శంకరుడు పాలంక బ్రహ్మభట్టు పిశపాటి పాపయెల్లయసూరి ఆవంచ చంద్రుడు అనువారు రచించినవ్యాఖ్యలుగూడ నున్నవి

ఈ గ్రంథమునందు గాయకులు గానము చేయుటకు నటకులు అభిన యించుటకు భక్తులు భజన చేయుటకు శాస్త్రజ్ఞులు తత్వశాస్త్రరహస్యములను తెలిసికొనుటకును అనువైన పద్యములు గలవు దీనిని ప్రతిదినము పారా యణము చేసి తరించ దలచువారుగూడ ననేకులు గలరు మచ్చునకు ఒక చిన్న రసగుళికను చూడుడు

"హస్తమాక్షిప్య యాతోఽసి బలాత్కృష్ణ కిమద్భుతమ్
హృదయాద్యది నిర్యాసి పౌరుషం గణయామి తే"
అని యొక గోపిక యనెను

ఇట్టి యీయుత్కృష్టశ్లోకములకు వెలగపూడి వెంగయామాత్యుడు రచించిన యాంధ్ర పద్యానువాదము అతిమనోహరముగ నున్నది

మహిమ్నస్తోత్రము

ఈ స్తోత్రమును రచించినపుష్పదంతుడు మహాశివభక్తాగ్రేసరు డగు గంధర్వరాజు ఈ గ్రంథకర్తనుగూర్చి స్కాందపురాణమునందలి ప్రభాస ఖండమునందును పద్మపురాణమునందును దేవీభాగవతమునందును సూచింప బడినది ప్రభాసక్షేత్రమును నిర్మించి యచట తీవ్ర మగుతప మాచరించి పర మేశ్వరానుగ్రహమునకు పాత్రుడై యచట పుష్పదంతేశ్వరుఁడు అనుపేర శివలింగమును బ్రతిష్ఠించి ప్రతిదినము భక్తితో నారాధించుచు కృతార్థు డైన మహానుభావుడు శ్రీ పుష్పదంతాచార్యుఁడు ఇతనిని గూర్చినదంతకథ యొకటి లోకప్రచారములో నున్నది -

'పుష్పదంతు డు తనతోటలోని పువ్వులచేఁ దృష్టి నందక అదృశ్య కరణీ' ప్రభావముచేత నొక రాజుయొక్క యుపవనమునందు బ్రవేశించి పువ్వు లను దొంగిలించుకొని తెచ్చి పరమేశ్వరు నారాధించు చుండెనట ఆరాజు తన శివార్చనకు పువ్వులు లభించకపోవుటచేత నాదొంగను బట్టుకొనుటకు ననేక ప్రయత్నములు చేసియు విఫలుఁ డయ్యెను తుద కారాజు మంత్రులసలహాప్రకార మాతోఁటచుట్టును శివనిర్మాల్యమును వెదఁజల్లించె నట మఱునాడు పుష్పదంతుఁ డెఱుఁగక యానిర్మాల్యమును దాఁటి తోఁటలోఁ బ్రవేశించె నట అంతటితో నతఁడు తనయదృశ్యకరణీమహిమను గోల్పోయి రాజభటులకుఁ గనపడెను వెంటనే వారతనిఁ బట్టుకొని బంధించి రాజసన్నిధికిఁ గొనిపోయిరి. రాజాజ్ఞచేతఁ

పుష్పదంతుడు కారాగారబద్ధుఁ డయ్యెను అపు డాగంధర్వుడు పశ్చాత్తాపపడి భక్తి భరితహృదయముతోఁ బరమేశ్వరుని స్తుతించెను. ఆస్తోత్రముచేతఁ బరమశివుఁడు సంతుష్టుఁడై కరుణించి పుష్పదంతునకుఁ దనసాయుజ్యమును బ్రసాదించెను "

శివమహిమ మిందు వర్ణితముగనుక శివమహిమ్నస్తోత్రము అని దీనికి సార్థకనామము ప్రసిద్ధముగానేర్పడెను మహిమస్తోత్రము అనుటకు బదులు 'మహిమ్నస్తోత్రము అనుట ఆర్షప్రయోగ మని తెలియ నగును ఇదియు నిర్దుష్టమే

పుష్పదంతేశ్వరలింగము' అనుపేర నొక లింగ మిప్పటికిని కాశీక్షేత్ర మునందు వెలసి యున్నది

ఈస్తోత్రము మిగులఁ బ్రాచీనము ఉపనిషదర్థ మగున ద్వైత మీస్తోత్రము నందుఁ బ్రతిపాదింపఁ బడినది కనుకఁ బ్రాచీనకాలమునుండి యీస్తోత్రమును భక్తులు వేదమువలె పారాయణము చేయుచు కృతకృత్యు లగుచున్నారు ఈగ్రంథ కర్త పౌరాణికపురుషుఁడు కాక ఐతిహాసికపురుషుఁడే యై యుండవచ్చును ఇతడు దీనిని గానము చేసెనుగనుక నితనికి, 'గంధర్వ' నామము ప్రసిద్ధ మై యుండనోపును అనికొందరి యభిప్రాయము కాని 'కుసుమదశననామా సర్వ గన్ధర్వరాజః అను శ్లోకపాదమువలన నితడు సర్వగన్ధర్వరాజు అని తెలియు చున్నదిగనుక నితఁడు గన్ధర్వుఁడే యై యుండు నని తోచుచున్నది

ఈ స్తోత్రమున కనేకవ్యాఖ్యానములు కలవు వానిలో ముఖ్యమైనది 'అద్వైతసిద్ధి కర్త యగు శ్రీమధుసూదన సరస్వతి రచించిన వ్యాఖ్య. ఈ వ్యాఖ్యాత యీస్తోత్రములోని 31 శ్లోకములకు మాత్రమే వ్యాఖ్యానమును రచించెనుగనుక మిగిలినశ్లోకములు తరువాతికవులు రచించి దీనిలోఁ జేర్చియుందు రని కొందరి యభిప్రాయము

భక్తిరసభరిత మైనయపూర్వకవితాధార యీస్తోత్రమునందు వెలసినది ఏమతమువారు ఏదేవతను పూజించినను ఆపూజలన్నియు నీకే చేరు నని శివుని గూర్చి స్తుతించుచు నీకవి యీక్రిందిశ్లోకమును గానము చేసెను -

త్రయీ సాంఖ్యం యోగః పశుపతిమతం వైష్ణవమితి
ప్రభిన్నే ప్రస్థానే పరమిదమదః పథ్యమితి చ
రుచీనాం వైచిత్ర్యాదృజుకుటిలనానాపథజుషామ్
నృణామేకో గమ్యస్త్వమసి పయసామర్ణవ ఇవ

చతురోక్తిచేత తనభక్తి నీక్రిందిశ్లోకములో చమత్కారముగా చెప్పినా డీకవి:-

వపుః ప్రాదుర్భావాదనుమితమిదం జన్మని పురా
పురారే న క్వాపి క్షణమపి భవంతం ప్రణతవాన్
నమన్ ముక్తస్సంప్రత్యహమతనురగ్రేఽప్యనతిమాన్
ఇతీశ క్షంతవ్యం తదిదమపరాధద్వయమపి

పాపములకు ప్రాశ్చిత్తముగా నిట్లు అని చెప్పెను -

"యత్ కృత్యం తన్న కృతం యదకృత్యం కృత్యవత్తదాచరితమ్
ఉభయోః ప్రాయశ్చిత్తం శివ తవ నామాక్షరద్వయోచ్చరితమ్

పరమేశ్వరుని గుణగణములు అప్రమేయములు అసంఖ్యాకములు నని యీ క్రింది శ్లోకములో భక్తిభరితుడై పుష్పదంతుడు చెప్పెను -

"అసితగిరిసమం స్యాత్ కజ్జలం సింధుపాత్రే
సురతరువరశాఖా లేఖినీ పత్రముర్వీ
లిఖతి యది గృహీత్వా శారదా సార్వకాలమ్
తదపి తవ గుణానామీశ పారం న యాతి "

ఇట్టి సర్వోత్కృష్టము లగుశతక-స్తోత్రరాజములు అనేకములు సంస్కృత వాఙ్మయమునందు గలవు వానిలో కొన్నింటిని ఆస్తికులు నిత్యము పారాయణము చేయుచుందురు ఈస్తోత్రవాఙ్మయము సంస్కృతములోనియితరసాహిత్య ముకన్న రసభావాద్యలంకారములలో నెందును తీసిపోదు విశేషించి అర్థము తెలిసి వీనిని జదువునపుడు భావుకులు తన్మయీ భావము చెందుదురు అట్టి శ్లోకములు శ్రీశంకరాకార్యుల కృతులలోను లీలాశుకుని కృతులలోను మహిమ్నస్తవములోను పెక్కులు మనకు కానవచ్చును

ఇట్టి ఉత్తమ కృతులను చదివి ఆనందించి తరించుటకుగాను అందరికి అందుబాటులో నుండువిధమున ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడెమీవారు ఈ గ్రంథమును ప్రచురించి ఆస్తికమహాజనులకు పరమోపకారము చేసినారు వీనిని చదువుటయేకాక కంఠస్థము చేసికొనినచో లలితసంస్కృతభాషలో మంచి పరిచయము గలుగుటయేకాక వాక్శుద్ధి కలిగి స్ఫుటోచ్చారణ అలవడుట తద్ద్వారా దైవభక్తి ఆధ్యాత్మిక చింతనగూడ సిద్ధించును.

ఇట్టి గ్రంథముయొక్క సంపాదకత్వమును ఒప్పగించి అకాడెమీ అధికారులు నాకు ఐహికాముష్మిక ఫలమును కలిగింప జేసినందుకు వారికి నే నెంతయో కృతజ్ఞుడను ఇతరకృతు లెవ్వియు నిట్టికృతులకు సాటిరావు ఎందుకనగా నవి మనస్సునకు మాత్రమే యానందమును కలిగించును ఈకృతులు మనస్సుతో బాటు ఆత్మకుగూడ పరమానందసంధాయకము లగును గనుక ప్రకాశకులకు కీర్తితోఁ బాటు పుణ్యముగూడ దీనివలన లభించిన దన వచ్చును

ఈ సత్కృతిని పాఠకుల కర్పించుచు అకాడెమీనేతలకు మరియొక పర్యాయము కృతజ్ఞతాంజలులు సమర్పించుచున్నాను

— కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీ శఙ్కరాచార్య విరచితా

శివానన్దలహరీ

కలాభ్యాం చూడాలఙ్కృతశశికలాభ్యాం నిజతపః-
ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే ।
శివాభ్యామస్తోకత్రిభువనశివాభ్యాం హృది పున-
ర్భవాభ్యామానన్దస్ఫురదనుభవాభ్యాం నతిరియమ్ 1

గలన్తీ శంభో త్వచ్చరితసరితః కిల్బిషరజో
దలన్తీ, ధీకుల్యాసరణిషు పతన్తీ విజయతామ్
దిశన్తీ సంసారభ్రమణపరితాపోపశమనమ్
వసన్తీ మచ్చేతోహ్రదభువి శివానన్దలహరీ 2

త్రయీవేద్యం హృద్యం త్రిపురహరమాద్యం త్రిణయనమ్
జటాభారోదారం చలదురగహారం మృగధరమ్
మహాదేవం దేవం మయి సదయభావం పశుపతిమ్
చిదాలమ్బం సామ్బం శివమతివిడమ్బం హృది భజే 3

సహస్రం వర్తన్తే జగతి విబుధాః క్షుద్రఫలదాః
న మన్యే స్వప్నే వా తదనుసరణం తత్కృతఫలమ్
హరిబ్రహ్మాదీనామపి నికటభాజామసులభమ్
చిరం యాచే శంభో ! శివ ! తవ పదామ్భోజభజనమ్ 4

స్మృతౌ శాస్త్రే వైద్యే శకునకవితాగానఫణితౌ
పురాణే మన్త్రే వా స్తుతినటనహాస్యేష్వచతురః
కథం రాజ్ఞాం ప్రీతిర్భవతి మయి కోఽహం పశుపతే ?
పశుం మాం సర్వజ్ఞ ! ప్రథితకృపయా పాలయ విభో ! । 5

ఘటో వా మృత్పిణ్డోఽప్యణురపి చ ధూమోఽగ్నిరచలః
పటో వా తన్తుర్వా పరిహరతి కిం ఘోరశమనమ్ ?

వృథా కణ్ఠక్షోభం వహసి తరసా తర్కవచసా
పదామ్భోజం శమ్భోర్భజ, పరమసౌఖ్యం వ్రజ సుధీః 6

మనస్తే పాదాబ్జే నివసతు, వచః స్తోత్రఫణితౌ
కరౌ చాభ్యర్చాయాం, శ్రుతిరపి కథాఽఽకర్ణనవిధౌ
తవ ధ్యానే బుద్ధిర్నయనయుగలం మూర్తివిభవే
పరగ్రన్థాన్కైర్వా పరమశివ జానే పరమతః 7

యథా బుద్ధిః శుక్తౌ రజతమితి కాచాశ్మని మణి-
ర్జలే పైష్టే క్షీరం భవతి మృగతృష్ణాసు సలిలమ్
తథా దేవభ్రాన్త్యా భజతి భవదన్యం జడజనో
మహాదేవేశం త్వాం మనసి చ న మత్వా పశుపతే ! 8

గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే
విశాలే శైలే చ భ్రమతి కుసుమార్థం జడమతిః
సమర్ప్యైకం చేతస్సరసిజముమానాథ ! భవతే
సుఖేనావస్థాతుం జన ఇహ న జానాతి కిమహో 9

నరత్వం దేవత్వం నగవనమృగత్వం మశకతా
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాఽదిజననమ్
సదా త్వత్పాదాబ్జస్మరణపరమానన్దలహరీ-
విహారాఽసక్తం చేద్ధృదయమిహ కిం తేన వపుషా ? 10

వటుర్వా గేహీ వా యతిరపి జటీ వా తదితరో
నరో వా యః కశ్చిద్భవతు భవ కిం తేన భవతి ?
యదీయం హృత్పద్మం యది భవదధీనం పశుపతే !
తదీయస్త్వం శంభో ! భవసి భవభారం చ వహసి 11

గుహాయాం గేహే వా బహిరపి వనే వాఽద్రిశిఖరే
జలే వా వహ్నౌ వా వసతు వసతేః కిం వద ఫలమ్ ?
సదా యస్యైవాన్తఃకరణమపి శంభో ! తవ పదే
స్థితం చేద్యోగోఽసౌ స చ పరమయోగీ స చ సుఖీ 12

అసారే సంసారే నిజభజనదూరే జడధియా
భ్రమన్తం మామన్ధం పరమకృపయా పాతు ముచితమ్
మదన్యః కో దీనస్తవ కృపణరక్షాఽతినిపుణః –
స్త్వదన్యః కో వా మే త్రిజగతి శరణ్యః పశుపతే ? 13

ప్రభుస్త్వం దీనానాం ఖలు పరమబన్ధుః పశుపతే ।
ప్రముఖ్యోఽహం తేషామపి కిముత బన్ధుత్వమనయోః
త్వయైవ క్షన్తవ్యాః శివ మదపరాధాశ్చ సకలాః
ప్రయత్నాత్కర్తవ్యం మదవనమియం బన్ధుసరణిః 14

ఉపేక్షా నో చేత్కిం న హరసి భవద్ధ్యానవిముఖామ్
దురాశాభూయిష్ఠాం విధిలిపిమశక్తో యది భవాన్
శిరస్తద్వైధాత్రం న న ఖలు సువృత్తం పశుపతే ।
కథం వా నిర్యత్నం కరనఖముఖేనైవ లులితమ్ 15

విరిఞ్చిర్దీర్ఘాయుర్భవతు భవతా తత్పరశిర–
శ్చతుష్కం సంరక్ష్యం స ఖలు భువి దైన్యం లిఖితవాన్
విచారః కో వా మాం విశదకృపయా పాతి శివ । తే
కటాక్షవ్యాపారః స్వయమపి చ దీనావనపరః 16

ఫలాద్వా పుణ్యానాం మయి కరుణయా వా త్వయి విభో
ప్రసన్నేఽపి స్వస్మిన్ భవదమలపాదాబ్జయుగలమ్
కథం పశ్యేయం మాం స్థగయతి నమః సంభ్రమజుషామ్
నిలిమ్పానాం శ్రేణిర్నిజకనకమాణిక్యమకుటైః 17

త్వమేకో లోకానాం పరమఫలదో దివ్యపదవీమ్
వహన్తస్త్వన్మూలాం పునరపి భజన్తే హరిముఖాః
కియద్వా దాక్షిణ్యం ? తవ శివ । మదాశా చ కియతీ ?
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరితదృశా ? 18

దురాశాభూయిష్ఠే దురధిపగృహద్వారఘటకే
దురన్తే సంసారే దురితనిలయే దుఃఖజనకే

మదాయాసం కిం న వ్యపనయసి ? కస్యోపకృతయే
వదేయం ప్రీతిశ్చేత్తవ శివ కృతార్థాః ఖలు వయమ్ 19

సదా మోహాటవ్యాం చరతి యువతీనాం కుచగిరౌ
నటత్యాశాశాఖాస్వటతి ఝటితి స్వైరమభితః
కపాలిన్ భిక్షో మే హృదయకపిమత్యన్తచపలమ్
దృఢం భక్త్యా బద్ధ్వా శివ భవదధీనం కురు విభో ! 20

ధృతిస్తమ్భాధారాం దృఢగుణనిబద్ధాం సగమనాం
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివససన్మార్గఘటితామ్
స్మరారే ! మచ్చేతఃస్ఫుటపటకుటీం ప్రాప్య విశదామ్
జయ స్వామిన్ ! శక్త్యా సహ శివగణైః సేవితవిభో 21

ప్రలోభాద్యైరర్థాహరణపరతన్త్రో ధనిగృహే
ప్రవేశోద్యుక్తస్సన్ భ్రమతి బహుధా తస్కరపతే
ఇమం చేతశ్చోరం కథమిహ సహే శంకరవిభో
తవాధీనం కృత్వా మయి నిరపరాధే కురు కృపామ్ 22

కరోమి త్వత్పూజాం సపది సుఖదో మే భవ విభో !
విధిత్వం విష్ణుత్వం దిశసి ఖలు తస్యాః ఫలమితి
పునశ్చ త్వాం ద్రష్టుం దివి భువి వహన్ పక్షిమృగతా-
మదృష్ట్వా తత్ఖేదం కథమిహ సహే శంకర విభో ! 23

కదా వా కైలాసే కనకమణిసౌధే సహ గణై-
ర్వసన్ శంభోరగ్రే స్ఫుటఘటితమూర్ధాఞ్జలిపుటః
విభో ! సామ్బ స్వామిన్ ! పరమశివ ! పాహీతి నిగదన్
విధాతౄణాం కల్పాన్ క్షణమివ వినేష్యామి సుఖతః 24

స్తవైర్బ్రహ్మాదీనాం జయజయవచోభిర్నియమినామ్
గణానాం కేలీభిర్మదకలమహోక్షస్య కకుది
స్థితం నీలగ్రీవం త్రిణయనముమాశ్లిష్టవపుషమ్
కదా త్వాం పశ్యేయం కరధృతమృగం ఖణ్డపరశుమ్ 25

కదా వా త్వాం దృష్ట్వా గిరిశ! తవ భవ్యాఙ్ఘ్రియుగలమ్
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్
సమాశ్లిష్యాఽఘ్రాయ స్ఫుటజలజగన్ధాన్పరిమలా-
నలభ్యాం బ్రహ్మాఽద్యైర్ముదమనుభవిష్యామి హృదయే 26

కరస్థే హేమాద్రౌ గిరిశ నికటస్థే ధనపతౌ
గృహస్థే స్వర్భూజామరసురభిచిన్తామణిగణే
శిరస్థే శీతాంశౌ చరణయుగలస్థేఽఖిలశుభే
కమర్థం దాస్యేఽహం భవతు భవదర్థం మమ మనః 27

సారూప్యం తవ పూజనే శివ మహాదేవేతి సంకీర్తనే
సామీప్యం శివభక్తిధుర్యజనతాసాంగత్య సంభాషణే
సాలోక్యం చ చరాచరాఽత్మకతనుధ్యానే భవానీపతే
సాయుజ్యం మమ సిద్ధమత్ర భవతి స్వామిన్! కృతార్థోఽస్మ్యహమ్ 28

త్వత్పాదామ్బుజమర్చయామి పరమం; త్వాం చిన్తయామ్యన్వహమ్;
త్వామీశం శరణం వ్రజామి వచసా త్వామేవ యాచే విభో ;
వీక్షాం మే దిశ చాక్షుషీం సకరుణాం దివ్యైశ్చిరం ప్రార్థితామ్
శంభో లోకగురో! మదీయమనసః సౌఖ్యోపదేశం కురు 29

వస్త్రోద్ధూతవిధౌ సహస్రకరతా పుష్పార్చనే విష్ణుతా
గన్ధే గన్ధవహాఽత్మతా ఽన్నపచనే బహిర్ముఖాధ్యక్షతా
పాత్రే కాఞ్చనగర్భతాఽస్తి మయి చేద్బాలేన్దుచూడామణే!
శుశ్రూషాం కరవాణి తే పశుపతే స్వామింస్త్రిలోకీగురో! 30

నాలం వా పరమోపకారక మిదం త్వేకం పశూనాంపతే
పశ్యన్ కుక్షిగతాంశ్చరాచరగణాన్బాహ్యస్థితాన్ రక్షితుమ్
సర్వామర్త్యపలాయనౌషధమితి జ్వాలాకరం భీకరమ్
నిక్షిప్తం గరలం గలే న గిలితం నోద్గీర్ణమేవ త్వయా 31

జ్వాలోగ్రః సకలామరాతిభయదః క్ష్వేలః కథం వా త్వయా
దృష్టః కిం చ కరే ధృతః కరతలే కిం పక్వజమ్బూఫలమ్

జిహ్వాయాం నిహితశ్చ సిద్ధఘుటికా వా కణ్ఠదేశే భృతః
కిం తే నీలమణిర్విభూషణమయం శంభో మహాత్మన్ వద 32

నాలం వా సకృదేవ దేవ భవతః సేవానతిర్వా నుతిః
పూజా వా స్మరణం కథాశ్రవణమప్యాలోకనం మాదృశామ్
స్వామిన్నస్థిరదేవతాఽనుసరణాఽఽయాసేన కిం లభ్యతే?
కా వా ముక్తిరితః కుతో భవతి చేత్కిం ప్రార్థనీయం సదా 33

కిం బ్రూమస్తవసాహసం పశుపతే కస్యాస్తి శమ్భో! భవ-
ద్ధైర్యం చేదృశమాత్మనః స్థితిరియం చాన్యైః కథం లభ్యతే
భ్రశ్యద్దేవగణం త్రసన్మునిగణం నశ్యత్ప్రపఞ్చం లయమ్
పశ్యన్నిర్భయ ఏక ఏవ విహరత్యానన్దసాన్ద్రో భవాన్ 34

యోగక్షేమధురన్ధరస్య సకలశ్రేయఃప్రదోద్యోగినో
దృష్టాదృష్టమతోపదేశకృతినో బాహ్యాన్తరవ్యాపినః
సర్వజ్ఞస్య దయాఽఽకరస్య భవతః కిం వేదితవ్యం మయా
శమ్భో! త్వం పరమాన్తరఙ్గ ఇతి మే చిత్తే స్మరామ్యన్వహమ్ 35

భక్తో భక్తిగుణాఽఽవృతే ముదమృతాఽఽపూర్ణే ప్రసన్నే మనః-
కుమ్భే సామ్బ! తవాఙ్ఘ్రిపల్లవయుగం సంస్థాప్య సంవిత్ఫలమ్
సత్త్వం మన్త్రముదీరయన్నిజశరీరాగారశుద్ధిం వహ-
న్పుణ్యాహం ప్రకటీకరోమి రుచిరం కల్యాణమాపాదయన్ 36

ఆమ్నాయామ్బుధిమాదరేణ సుమనఃసఙ్ఘాస్సముద్యన్మనో-
మన్థానం దృఢభక్తిరజ్జుసహితం కృత్వా మథిత్వా తతః
సోమం కల్పతరుం సుపర్వసురభిం చిన్తామణిం ధీమతామ్
నిత్యాఽఽనన్దసుధాం నిరన్తరరమాసౌభాగ్యమాతన్వతే 37

ప్రాక్పుణ్యాచలమార్గదర్శితసుధామూర్తిః ప్రసన్నశ్శివః
సోమస్సద్గుణసేవితో మృగధరః పూర్ణస్తమోమోచకః
చేతఃపుష్కరలక్షితో భవతి చేదానన్దపాథోనిధిః
ప్రాగల్భ్యేన విజృమ్భతే సుమనసాం వృత్తిస్తదా జాయతే 38

ధర్మో మే చతురఙ్ఘ్రికః సుచరితః పాపం వినాశం గతమ్
కామక్రోధమదాఽదయో విగలితాః కాలః సుఖాఽవిష్కృతః
జ్ఞానాఽనన్దమహౌషధిః సుఫలితా కైవల్యనాథే సదా
మాన్యే మానసపుణ్డరీకనగరే రాజావతంసే స్థితే 39

ధీయన్త్రేణ వచోఘటేన కవితాకుల్యోపకుల్యాక్రమై-
రానీతైశ్చ సదాశివస్య చరితామ్భోరాశిదివ్యామృతైః
హృత్కేదారయుతాశ్చ భక్తికలమాః సాఫల్యమాతన్వతే
దుర్భిక్షాన్మమ సేవకస్య భగవన్ విశ్వేశ ! భీతిః కుతః ? 40

పాపోత్పాతవిమోచనాయ రుచిరైశ్వర్యాయ మృత్యుఞ్జయ-
స్తోత్రధ్యాననతిప్రదక్షిణసపర్యాఽఽలోకనాఽకర్ణనే
జిహ్వాచిత్తశిరోఽఙ్ఘ్రిహస్తనయనశ్రోత్రైరహం ప్రార్థితో
మామాజ్ఞాపయ తన్నిరూపయ ముహుర్మామేవ మా మేఽవచః 41

గామ్భీర్యం పరిఖాపదం ఘనధృతిః ప్రాకార ఉద్యద్గుణ-
స్తోమశ్చాఽఽప్తబలం ఘనేన్ద్రియచయో ద్వారాణి దేహే స్థితః
విద్యావస్తుసమృద్ధిరిత్యఖిలసామగ్రీసమేతే సదా
దుర్గాఽతిప్రియ దేవ! మామకమనోదుర్గే నివాసం కురు 42

మా గచ్ఛ త్వమితస్తతో గిరిశ భో! మయ్యేవ వాసం కురు
స్వామిన్ ఆదికిరాత ! మామకమనఃకాన్తారసీమాన్తరే
వర్తన్తే బహుశో మృగా మదజుషో మాత్సర్యమోహాఽఽదయః
తాన్ హత్వా మృగయావినోదరుచితాలాభం చ సమ్ప్రాప్స్యసి 43

కరలగ్నమృగః కరీన్ద్రభఙ్గో ఘనశార్దూలవిఖణ్డనోఽస్తజన్తుః
గిరిశో విశదాఽఽకృతిశ్చ చేతఃకుహరే పఞ్చముఖోఽస్తి మే కుతో భీః? 44

ఛన్దఃశాఖిశిఖాఽన్వితైర్ద్విజవరైః సంసేవితే శాశ్వతే
సౌఖ్యాఽఽపాదిని ఖేదభేదిని సుధాఽఽసారైః ఫలైర్దీపితే
చేతఃపక్షిశిఖామణే! త్యజ వృథాసఞ్చారమన్యైరలమ్
నిత్యం శఙ్కరపాదపద్మయుగలీనీడే విహారం కురు 45

ఆకీర్ణే నఖరాజికాన్తివిభవైరుద్యత్సుధావైభవై-
రాధౌతేఽపి చ పద్మరాగలలితే హంసవ్రజైరాశ్రితే
నిత్యం భక్తివధూగణైశ్చ రహసి స్వేచ్ఛావిహారం కురు
స్థిత్వా మానసరాజహంసః గిరిజానాథాఙ్ఘ్రిసౌధాన్తరే 46

శంభుధ్యానవసన్తసఙ్గిని హృదారామేఽఘజీర్ణచ్ఛదాః
స్రస్తాః భక్తిలతాచ్ఛటా విలసితాః పుణ్యప్రవాలశ్రితాః;
దీప్యన్తే గుణకోరకా జపవచః పుష్ణాతి సద్వాసనా-
జ్ఞానాఽనన్దసుధామరన్దలహరీసంవిత్ఫలాభ్యున్నతిః 47

నిత్యాఽనన్దరసాఽలయం సురమునిస్వాన్తామ్బుజాతాఽఽశ్రయమ్
స్వచ్ఛం సద్ద్విజసేవితం కలుషహృత్సద్వాసనాఽఽవిష్కృతమ్
శమ్భుధ్యానసరోవరం వ్రజ మనోహంసావతంస స్థిరమ్
కిం క్షుద్రాఽఽశ్రయపల్వలభ్రమణసఞ్జాతశ్రమం ప్రాప్స్యసి 48

ఆనన్దామృతపూరితా హరపదామ్భోజాఽలవాలోద్యతా
స్థైర్యోపఘ్నముపేత్య భక్తిలతికా శాఖోపశాఖాఽన్వితా
ఉచ్చైర్మానసకాయమానపటలీమాక్రమ్య నిష్కల్మషా
నిత్యాభీష్టఫలప్రదా భవతు మే సత్కర్మసంవర్ధితా 49

సన్ధ్యాఽఽరమ్భవిజృమ్భితం శ్రుతిశిరఃస్థానాన్తరాధిష్ఠితమ్
సప్రేమభ్రమరాభిరామమసకృత్సద్వాసనాశోభితమ్
భోగీన్ద్రాభరణం సమస్తసుమనఃపూజ్యం గుణాఽఽవిష్కృతమ్
సేవే శ్రీగిరిమల్లికార్జునమహాలిఙ్గం శివాఽఽలిఙ్గితమ్ 50

భృఙ్గీచ్ఛానటనోత్కటః కరిమదగ్రాహీ స్ఫురన్మాధవాఽ-
హ్లాదో నాదయుతో మహాసితవపుః పఞ్చేషుణాచాఽఽదృతః
సత్పక్షః సుమనోవనేషు స పునః సాక్షాన్మదీయే మనో-
రాజీవే భ్రమరాఽధిపో విహరతాం శ్రీశైలవాసో విభుః 51

కారుణ్యామృతవర్షిణం ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠమ్
విద్యాసస్యఫలోదయాయ సుమనస్సంసేవ్యమిచ్ఛాఽఽకృతిమ్

నృత్యద్భక్తమయూరమద్రినిలయం చఞ్చజ్జటామణ్డలమ్
శమ్భో వాఞ్ఛతి నీలకంధర సదా త్వాం మే మనశ్చాతకః 52

ఆకాశేన శిఖీ సమస్తఫణినాం నేత్రా కలాపీ నతా-
నుగ్రాహిప్రణవోపదేశనినదైః కేకీతి యో గీయతే
శ్యామాం శైలసముద్భవాం ఘనరుచిం దృష్ట్వా నటన్తం ముదా
వేదాన్తోపవనే విహారరసికం తం నీలకణ్ఠం భజే 53

సన్ధ్యాఘర్మదినాత్యయో హరికరాఘాతప్రభూతానక-
ధ్వానో వారిదగర్జితం దివిషదాం దృష్టిచ్ఛటా చఞ్చలా
భక్తానాం పరితోషబాష్పవితతిర్వృష్టిర్మయూరీ శివా
యస్మిన్నుజ్జ్వలతాణ్డవం విజయతే తం నీలకణ్ఠం భజే 54

ఆద్యాయామితతేజసే శ్రుతిపదై్ర్వేద్యాయ సాధ్యాయ తే
విద్యాఽఽనన్దమయాఽఽత్మనే త్రిజగతః సంరక్షణోద్యోగినే
ధ్యేయాయాఖిలయోగిభిః సురగణైర్గేయాయ మాయావినే
సమ్యక్తాణ్డవసంభ్రమాయ జటినే సేయం నతిః శమ్భవే 55

నిత్యాయ త్రిగుణాఽఽత్మనే పురజితే కాత్యాయనీశ్రేయసే
సత్యాయాఽఽదికుటుమ్బినే మునిమనఃప్రత్యక్షచిన్మూర్తయే
మాయాసృష్టజగత్త్రయాయ సకలాఽమ్నామాన్తసంచారిణే
సాయంతాణ్డవసమ్భ్రమాయ జటినే సేయం నతిః శమ్భవే 56

నిత్యం స్వోదరపూరణాయ సకలానుద్దిశ్య విత్తాఽశయా
వ్యర్థం పర్యటనం కరోమి భవతః సేవాం న జానే విభో
మజ్జన్మాన్తరపుణ్యపాకబలతస్త్వం శర్వ ! సర్వాన్తర-
స్తిష్ఠస్యేవ హి తేన వా పశుపతే ! తే రక్షణీయోఽస్మ్యహమ్ 57

ఏకో వారిజబాన్ధవః క్షితినభోవ్యాప్తం తమోమణ్డలమ్
భిత్త్వా లోచనగోచరోఽపి భవతి త్వం కోటిసూర్యప్రభః
వేద్యః కిం న భవస్యహో ఘనతరం కీదృగ్భవేన్మత్తమ-
స్తత్సర్వం వ్యపనీయ మే పశుపతే సాక్షాత్ప్రసన్నో భవ 58

హంసః పద్మవనం సమిచ్ఛతి యథా నీలామ్బుదం చాతకః
కోకః కోకనదప్రియం ప్రతిదినం చన్ద్రం చకోర స్తథా
చేతో వాఞ్ఛతి మామకం పశుపతేః చిన్మార్గమృగ్యం విభో!
గౌరీనాథ! భవత్పదాబ్జయుగలం కైవల్యసౌఖ్యప్రదమ్ 59

రోధస్తోయహృతః శ్రమేణ పథికశ్ఛాయాం తరోర్వృష్టితో
భీతః స్వస్థగృహం గృహస్థమతిథిర్దీనః ప్రభుం ధార్మికమ్
దీపం సన్తమసాకులశ్చ శిఖినం శీతావృత స్త్వం తథా
చేతః! సర్వభయాపహం వ్రజ సుఖం శమ్భోః పదామ్భోరుహమ్ 60

అఙ్కోలం నిజబీజ సన్తతిరయస్కాన్తోపలం సూచికా
సాధ్వీ నైజవిభుం లతా క్షితిరుహం సిన్ధుస్సరిద్వల్లభమ్
ప్రాప్నోతీహ యథా తథా పశుపతేః పాదారవిన్దద్వయమ్
చేతోవృత్తిరుపేత్య తిష్ఠతి సదా సా భక్తిరిత్యుచ్యతే 61

ఆనన్దాశ్రుభిరాతనోతి పులకం నైర్మల్యతశ్ఛాదనమ్
వాచాశఙ్ఖముఖే స్థితైశ్చ జఠరాఽపూర్తిం చరిత్రామృతైః।
రుద్రాక్షైర్భసితేన దేవ! వపుషో రక్షాం భవద్భావనా-
పర్యఙ్కే వినివేశ్య భక్తిజననీ భక్తార్భకం రక్షతి 62

మార్గాఽవర్తితపాదుకా పశుపతేరఙ్గస్య కూర్చాయతే
గణ్డూషామ్బునిషేచనం పురరిపోర్దివ్యాభిషేకాయతే।
కించిద్భక్షితమాంసశేషకబలం నవ్యోపహారాయతే
భక్తిః కిం న కరోత్యహో వనచరో భక్తావతంసాయతే 63

వక్షస్తాడనమన్తకస్య కఠినాపస్మారసమ్మర్దనమ్
భూభృత్పర్యటనం నమత్సురశిరఃకోటీరసంఘర్షణమ్
కర్మేదం మృదులస్య తావకపదద్వన్ద్వస్య కిం వోచితమ్
మచ్చేతోమణిపాదుకావిహరణం శమ్భో! సదాఽఙ్గీకురు 64

వక్షస్తాడనశఙ్కయా విచలితో వైవస్వతో నిర్జరాః
కోటీరోజ్జ్వలరత్నదీపకలికానీరాజనం కుర్వతే

దృష్ట్వా ముక్తివధూస్తనోతి నిభృతాఽశ్లేషం భవానీపతేః
యచ్చేతస్తవ పాదపద్మభజనం తస్యేహ కిం దుర్లభమ్ ? 65

క్రీడాఽర్థం సృజసి ప్రపఞ్చమఖిలం క్రీడామృగాస్తే జనాః
యత్కర్మాఽఽచరితం మయా చ భవతః ప్రీత్యై భవత్యేవ తత్ ।
శమ్భో ! స్వస్య కుతూహలస్య కరణం మచ్చేష్టితం నిశ్చితమ్
తస్మాన్మామకరక్షణం పశుపతే కర్తవ్యమేవ త్వయా 66

బహువిధపరితోషబాష్పపూరస్ఫుటపులకాఙ్కితచారుభోగభూమిమ్
చిరపదఫలకాఙ్క్షిసేవ్యమానాం పరమసదాశివభావనాం ప్రపద్యే 67

అమితముదమృతం ముహుర్దుహన్తీమ్
విమలభవత్పదగోష్ఠమావసన్తీమ్
సదయ ! పశుపతే ! సుపుణ్యపాకామ్
సమ ! పరిపాలయ భక్తిధేనుమేకామ్ 68

జడతా పశుతా కలఙ్కితా కుటిలచరత్వం చ నాస్తి మయి దేవ !
అస్తి యది రాజమౌలే ! భవదాభరణస్య నాస్మి కిం పాత్రమ్ ? 69

అరహసి రహసి స్వతన్త్రబుద్ధ్యా
వరివసితుం సులభః ప్రసన్నమూర్తిః
అగణితఫలదాయకః ప్రభుర్మే
జగదధికో హృది రాజశేఖరోఽస్తి 70

ఆరూఢభక్తిగుణకుఞ్చితభావచాప-
యుక్తైః శివస్మరణబాణగణైరమోఘైః
నిర్జిత్య కిల్బిషరిపూన్ విజయీ సుధీన్ద్రః
సాఽనన్దమావహతి సుస్థిరరాజలక్ష్మీమ్ 71

ధ్యానాఞ్జనేన సమవేక్ష్య తమఃప్రదేశమ్
భిత్త్వా మహాబలిభిరీశ్వరనామమన్త్రైః
దివ్యాఽఽశ్రితం భుజగభూషణముద్వహన్తి
యే పాదపద్మమిహ తే శివ ! తే కృతార్థాః 72

భూదారతాముదవహద్యదపేక్షయా శ్రీ-
భూదార ఏవ కిమతః సుమతే ! లభస్వ
కేదారమాకలితముక్తిమహౌషధీనామ్
పాదారవిన్దభజనం పరమేశ్వరస్య 73

ఆశాపాశక్లేశదుర్వాసనారి భేదోద్యుక్తైర్దివ్యగన్ధైరమన్దైః
ఆశాశాటీకస్యపాదారవిన్దం చేతఃపేటీం వాసితాం మే తనోతు 74

కల్యాణినం సరసచిత్రగతిం సవేగమ్
సర్వేఙ్గితజ్ఞమనఘం ధ్రువలక్షణాఽఢ్యమ్
చేతస్తురఙ్గమధిరుహ్య చర స్మరారే !
నేతః సమస్తజగతాం వృషభాధిరూఢః ! 75

భక్తిర్మహేశపదపుష్కరమావసన్తీ
కాదమ్బినీవ కురుతే పరితోషవర్షమ్
సమ్పూరితో భవతి యస్య మనస్తటాకః
తజ్జన్మసస్యమఖిలం సఫలం చ నాన్యత్ 76

బుద్ధిః స్థిరా భవితుమీశ్వర పాదపద్మ-
సక్తా వధూర్విరహిణీవ సదా స్మరన్తీ
సద్భావనాస్మరణదర్శనకీర్తనాఽది-
సమ్మోహితేవ శివమన్త్రజపేన విన్తే 77

సదుపచారవిధిష్వనుబోధితాం సవినయాం సుహృదం సముపాశ్రితామ్
మమ సముద్ధర బుద్ధిమిమాం ప్రభో వరగుణేన నవోఢవధూమివ 78

నిత్యం యోగిమనఃసరోజదలసఞ్చారక్షమస్త్వత్క్రమః
శమ్భో తేన కథం కఠోరయమరాడ్వక్షఃకవాటక్షతిః
అత్యన్తం మృదులం త్వదఙ్ఘ్రియుగలం హా మే మనశ్చిన్తయ-
త్యేతల్లోచనగోచరం కురు విభో హస్తేన సంవాహయే 79

ఏష్యత్యేష జనిం మనోఽస్య కఠినం తస్మిన్నటానీతి మ-
ద్రక్షాయై గిరిసీమ్ని కోమలపదన్యాసః పురాఽభ్యాసితః

నో చేద్దివ్యగృహాన్తరేషు సుమనస్తల్పేషు వేద్యాదిషు
ప్రాయస్సత్సు శిలాతలేషు నటనం శంభో ! కిమర్థం తవ? 80

కశ్చిత్కాలముమామహేశ భవతః పాదావిన్దార్చనైః
కశ్చిద్ధ్యానసమాధిభిశ్చ నతిభిః కశ్చిత్కథాఽఽకర్ణనైః
కశ్చిత్కఞ్చిదవేక్షణైశ్చ నుతిభిః కశ్చిద్దశామీదృశీమ్
యః ప్రాప్నోతి ముదా త్వదర్పితమనా జీవన్ స ముక్తః ఖలు 81

బాణత్వం వృషభత్వమర్ధవపుషా భార్యాత్వ మార్యా పతే !
ఘోణిత్వం సఖితా మృదఙ్గవహతా చేత్యాదిరూపం దధౌ
త్వత్పాదే నయనార్పణం చ కృతవాంస్త్వద్దేహభాగో హరిః
పూజ్యాత్పూజ్యతరః స ఏవ హి న చేత్కో వా తదన్యోఽధికః ? 82

జననమృతియుతానాం సేవయా దేవతానామ్
న భవతి సుఖలేశః సంశయో నాస్తి తత్ర
అజనిమమృతరూపం సామ్బమీశం భజన్తే
య ఇహ పరమసౌఖ్యం తే హి ధన్యా లభన్తే 83

శివ తవ పరిచర్యాసన్నిధానాయ గౌర్యా
భవ మమ గుణధుర్యాం బుద్ధికన్యాం ప్రదాస్యే
సకలభువనబన్ధో సచ్చిదానన్దసిన్ధో !
సదయః హృదయగేహే సర్వదా సంవస త్వమ్ ! 84

జలధిమథనదక్షో నైవ పాతాలభేదీ
న చ వనమృగయాయాం నైవ లుబ్ధః ప్రవీణః
అశనకుసుమభూషావస్త్రముఖ్యాం సపర్యామ్
కథయ కథమహం తే కల్పయామీన్దుమౌళే ! 85

పూజాద్రవ్యసమృద్ధయో విరచితాః పూజాం కథం కుర్మహే ?
పక్షిత్వం న చ వా కిటిత్వమపి న ప్రాప్తం మయా దుర్లభమ్
జానే మస్తకమఙ్ఘ్రిపల్లవముమాజానే న తేఽహం విభో !
న జ్ఞాతం హి పితామహేన హరిణా తత్త్వేన తద్రూపిణా 86

అశనం గరలం ఫణీ కలాపో
వసనం చర్మ చ వాహనం మహోక్షః

మమ దాస్యసి కిం కిమస్తి శంభో ।
తవ పాదామ్బుజభక్తిమేవ దేహి 87

యదా కృతామ్భోనిధిసేతుబన్ధన ః
కరస్థలాధఃకృతపర్వతాధిప ః
భవాని తే లఙ్ఘితపద్మసమ్భవ—
స్తదా శివార్చాస్తవభావనక్షమ ః 88

నతిభిర్నుతిభిస్త్వమీశ ! పూజా—
విధిభిర్ధ్యానసమాధిభిర్న తుష్ట ః
ధనుషా ముసలేన చాశ్మభిర్వా
వద తే ప్రీతికరం తథా కరోమి 89

వచసా చరితం వదామి శంభో—
రహముద్యోగవిధాసు తేఽప్రసక్త ః
మనసా కృతిమీశ్వరస్య సేవే
శిరసా చైవ సదాశివం నమామి 90

ఆద్యాఽవిద్యా హృద్గతా నిర్గతాఽఽసీత్
విద్యా హృద్యా హృద్గతా త్వత్ప్రసాదాత్
సేవే నిత్యం శ్రీకరం త్వత్పదాబ్జమ్
భావే ముక్తేర్భాజనం రాజమౌలేః 91

దూరీకృతాని దురితాని దురక్షరాణి
దౌర్భాగ్యదుఃఖదురహఙ్కృతిదుర్వచాంసి
సారం త్వదీయచరితం నితరాం పిబన్తమ్
గౌరీశ ! మామిహ సముద్ధర సత్కటాక్షైః 92

సోమకలాధరమౌలౌ కోమలఘనకన్ధరే మహామహసి
స్వామిని గిరిజానాథే మామకహృదయం నిరన్తరం రమతామ్ 93

సా రసనా, తే నయనే, తావేవ కరౌ, స ఏవ కృతకృత్యః,
యా యే యౌ యో భర్గం వదతీక్షేతే సదాఽర్చత. స్మరతి 94

అతిమృదులౌ మమ చరణా-
వతికఠినం తే మనో భవానీశ।
ఇతి విచికిత్సాం సన్త్యజ
శివ। కథమాసీద్గిరౌ తథాఽఽవేశః 95

ధైర్యాఙ్కుశేన నిభృతం రభసాదాకృష్య భక్తిశృఙ్ఖలయా
పురహర చరణాఽలానే హృదయమదేభం బధాన చిద్యన్త్రైః 96

ప్రచరత్యభితః ప్రగల్భవృత్త్యా
మదవానేష మనఃకరీ గరీయాన్
పరిగృహ్య నయేన భక్తిరజ్జ్వా
పరమస్థాణుపదం దృఢం నయాముమ్ 97

సర్వాలఙ్కారయుక్తాం సరలపదయుతాం సాధువృత్తాం సువర్ణామ్
సద్భిః సంస్తూయమానాం సరసగుణయుతాం లక్షితాం లక్షణాఢ్యామ్
ఉద్యద్భూషావిశేషాముపగతవినయాం ద్యోతమానార్థరేఖామ్
కల్యాణీం దేవ। గౌరీప్రియ। మమ కవితాకన్యకాం త్వం గృహాణ 98

ఇదం తే యుక్తం వా పరమశివ. కారుణ్యజలధే।
గతౌ తిర్యగ్రూపం తవ పదశిరోదర్శనధియా
హరిబ్రహ్మాణౌ తౌ దివి భువి చరన్తౌ శ్రమయుతౌ
కథం శంభో। స్వామిన్ కథయ మమ వేద్యోఽసి పురతః 99

స్తోత్రేణాలమహం ప్రవచ్మి న మృషా దేవా విరిఞ్చాదయః
స్తుత్యానాం గణనాప్రసఙ్గసమయే త్వామగ్రగణ్యం విదుః
మాహాత్మ్యాగ్రవిచారణప్రకరణే ధానాతుషస్తోమవ-
ద్ధూతాస్త్వాం విదురుత్తమోత్తమఫలం శంభో భవత్సేవకాః 100

ఇతి శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యస్య
శ్రీ గోవిన్ద భగవత్పూజ్య పాదశిష్యస్య
శ్రీ మచ్ఛఙ్కర భగవత్పాదకృతౌ
శివానన్దలహరీ సమ్పూర్ణా

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీ శఙ్కరాచార్య విరచితా

సౌన్దర్యలహరీ

శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుమ్
న చేదేవం దేవో న ఖలు కుశలః స్పన్దితుమపి
అతస్త్వామారాధ్యాం హరిహరవిరిఞ్చాఽదిభిరపి
ప్రణన్తుం స్తోతుం వా కథమకృతపుణ్యః ప్రభవతి 1

తనీయాంసం పాంసుం తవ చరణపఙ్కేరుహభవమ్
విరిఞ్చిస్సఞ్చిన్వన్ విరచయతి లోకానవికలమ్
వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసామ్
హరిస్సఙ్క్షుద్యైనం భజతి భసితోద్ధూలనవిధిమ్ 2

అవిద్యానామన్తస్తిమిరమిహిరద్వీపనగరీ
జడానాం చైతన్యస్తబకమకరన్దస్రుతిఝరీ
దరిద్రాణాం చిన్తామణిగుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపువరాహస్య భవతి 3

త్వదన్యః పాణిభ్యామభయవరదో దైవతగణ-
స్త్వమేకా నైవాసి ప్రకటితవరా భీత్యభినయా
భయాత్త్రాతుం దాతుం ఫలమపి చ వాఞ్ఛాసమధికమ్
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ 4

హరిస్త్వామారాధ్య ప్రణతజనసౌభాగ్యజననీమ్
పురా నారీ భూత్వా పురరిపుమపి క్షోభమనయత్
స్మరోఽపి త్వాం నత్వా రతినయనలేహ్యేన వపుషా
మునీనామప్యన్తః ప్రభవతి హి మోహాయ జగతామ్ 5

ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయా పఞ్చ విశిఖాః
వసన్తస్సామన్తో మలయమరుదాయోధనరథః

తథాఽప్యేకస్సర్వం హిమగిరిసుతే ! కామపి కృపా_
మపాఙ్గాత్తే లబ్ధ్వా జగదిదమనఙ్గో విజయతే 6

క్వణత్కాఞ్చీదామా కరికలభ కుమ్భస్తననతా
పరిక్షీణా మధ్యే పరిణతశరచ్చన్ద్రవదనా
ధనుర్బాణాన్ పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తాదాస్తాం నః పురమథితురాహోపురుషికా 7

సుధాసిన్ధోర్మధ్యే సురవిటపివాటీపరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చిన్తామణిగృహే
శివాఽకారే మఞ్చే పరమశివపర్యఙ్కనిలయామ్
భజన్తి త్వాం ధన్యాః కతిచన చిదానన్దలహరీమ్ 8

మహీం మూలాఽధారే కమపి మణిపూరే హుతవహమ్
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వా కులపథమ్
సహస్రారే పద్మే సహ రహసి పత్యా విహరసి 9

సుధాధారాఽఽసారైశ్చరణయుగలాన్తర్విగలితైః
ప్రపఞ్చం సిఞ్చన్తీ పునరపి రసాఽఽమ్నాయమహసః
అవాప్య స్వాం భూమిం భుజగనిభమధ్యుష్టవలయమ్
స్వమాత్మానం కృత్వా స్వపిషి కులకుణ్డే కుహరిణి 10

చతుర్భిశ్శ్రీకణ్ఠైశ్శివయువతిభిః పఞ్చభిరపి
ప్రభిన్నాభిశ్శమ్భోర్నవభిరపి మూలప్రకృతిభిః
చతు(త్రయ)శ్చత్వారింశద్వసుదలకలాశ్రత్రివలయ_
త్రిరేఖాభిస్సార్ధం తవ శరణకోణాః పరిణతాః 11

త్వదీయం సౌన్దర్యం తుహినగిరికన్యే తులయితుమ్
కవీన్ద్రాః కల్పన్తే కథమపి విరిఞ్చిప్రభృతయః
యదాలోకౌత్సుక్యాదమరలలనా యాన్తి మనసా
తపోభిర్దుష్ప్రాపామపి గిరిశసాయుజ్యపదవీమ్ 12

